జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
# నిజామాబాద్
శనివారం 26 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## బాల్కొండ బీఆర్ యస్ కు భారీ ఝులక్..!



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ వలసల బెడద మొదలైంది. ఎమ్మెల్యే ప్రాతినిధ్యం బాల్కొండలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. అదికూడా పార్టీ అధినేత కేసీఆర్ అంతరంగికుడు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న బాల్కొండలో మరో సారి వలసలు మొదలు కావడం పార్టీవర్గాల్లో చర్చనీయాం శమైంది. భీమ్ గల్ మున్సిపల్ చైర్పర్సన్ కన్నెప్రేమలత భర్త సురేందర్ తో పాటు మోర్తాడ్ మాజీ ఎంపీపీ శివలింగ్ శ్రీనివాస్లు శుక్రవారం ఉదయం హైదరాబాద్లోని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రిసుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇద్దరు బలమైన బిసి నేతలు ఒకేసారి పార్టీ ని వీడడం హాట్ టాపిక్ గా మారింది. నిజానికి వీరిద్దరూ గతంలో కాంగ్రెస్ లోనే సుదీర్ఘ కాలం పనిచేసినవారే. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కి బినామీ గా

## కొత్వాల్ లేక యాక్షన్‌కు.. బ్రేక్ పడ్డట్టేనా..?





### కొత్త కమిషనర్ నియామకం ఎప్పుడో?

- ఇసుక అక్రమ రవాణాకు సహకరించిన వారిపై చర్యలు తీసుకుంటారా?
- బదిలీ అయిన పోలీసు సిబ్బందిని రిలీవ్ చేస్తారా లేదా?
- టాస్క్ ఫోర్స్ ఏర్పాటుపై అనుమానాలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

వివరాలు 2లో..

ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: బీయర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసీయర్ తోనే గిరిజనుల అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమ్ గల్ మండలం కేంద్రం బంజార భవనం కు ప్రహరీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి, మండలంలోని సంతోష్ నగర్ తాండ, సుదర్శన్ నగర్ తాండల్లో నిర్మాణం పూర్తి అయిన

## శిశు గృహ కు శిశువు అప్పగింత

### జీ జీ హెచ్ సూపరిండెంట్ ప్రతిమా రాజ్ వెల్లడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ : జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శిశువును శుక్రవారం శిశుగృహకు అప్పగించినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జీజీహెచ్కు మైనర్ బాలిక ప్రసవానికి వచ్చిందని, ఆమె ఆడబిడ్డను జన్మనిచ్చినప్పటికీ అనారోగ్యకారణాలరీత్యా కొన్నిరోజులకే మృతి చెందిందన్నారు. పుట్టిన బిడ్డ ఆరోగ్య పరిస్థితి సైతం క్లిష్టంగా ఉండడంతో పాపకు చికిత్స ెఅందించామన్నారు. అనాథగా మారిన శిశువుకు ఆకర్ష అని నామకరణం చేసి శిశుగృహ అధికారులకు అప్పజెప్పినట్లు సూపరింటెండెంట్ పేర్కొన్నారు.



## కేసీఆర్ తోనే గిరిజన అభివృద్ధి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: బీయర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసీయర్ తోనే గిరిజనుల అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమ్ గల్ మండలం కేంద్రం బంజార భవనం కు ప్రహరీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి, మండలంలోని సంతోష్ నగర్ తాండ, సుదర్శన్ నగర్ తాండల్లో నిర్మాణం పూర్తి అయిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చిన్న చిన్న గ్రామాలతో పాటు గిరిజన తాండలను అభివృద్ధి చేసేందుకు గాను గ్రామ పంచాయతీ లుగా మార్చి, వాటికి సొంత భవనాలను మంజూరు చేశారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీల్లో అతి చిన్న గ్రామ పంచాయతీలు ఇవే కావచ్చునేమోనని అయన అన్నారు.అంతే కాకుండా కానిస్టెన్సీ ఒక్క బంజార భవనాన్ని గిరిజనులు అడగడం తడవుగా బాల్కొండ కానిస్టెన్సీ లో భీమ్ గల్ పట్టణం లో రూ.50లక్షలతో బంజారా భవన్ ను నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. బంజారా భవన్ కు ప్రహరీ కావాలని అడగగా సీడీపీ నిధుల నుండి రూ. 17 లక్షల మంజూరు చేసి ఈ రోజు ఆపనులకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో బంజార నాయకులు, బీయర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూర్ పీ.హెచ్.సీ, జెడ్పి హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, అక్టోబర్ 25 : రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ లో చేపట్టిన పనులను పరిశీలించి, ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో వేర్వేరుగా జరుగుతున్న బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా, వారికి అర్ధమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9 తరగతి గదిని సందర్శించి

## రక్తదానం ప్రాణదానంతో సమానం రెంజల్ ఎస్ఐ సాయన్న.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 25(ప్రజాజ్యోతి ):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా బోధన్ పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా రెంజల్ ఎస్ ఐ సాయన్న పాల్గోని రక్తదానం చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త దానం చెయ్యాలని ఇలా చెయ్యడం ద్వారా మనకు తెలియకుండానే మనం ఇంకొకరి ప్రాణాలు కాపాడినవారం అవుతామని రక్త దానం ప్రాణ దానం తో సమానం అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు



**ప్రజా జ్యోతి ఆర్మూర్** ఆర్మూర్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని ఎంఆర్ గార్డెన్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఆర్మూరు ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణాలు కాపాడవచ్చున్నారు.రక్తదానం చేసిన వారిని అభినందించారు.కార్యక్రమంలో ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ రవికుమార్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మున్నా, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పెరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. కార్యక్రమాన్ని అదనపు ఏసీపీ(అడ్మిన్) కోటేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ రకాల గన్స్ను ప్రభుత్వ మెడికల్ కళాశాల, కాకతీయ, నిశిత మహిళా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (ఎఆర్) శంకర్ నాయక్, ఆర్మడ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య, ఫోరెన్సిక్ హెచ్వడీ నాగమోహన్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా పాల్గొన్నారు.

## ఏఐసీసీ ప్రతినిధితో పీ సీ సీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ భేటీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ను న్యూఢిల్లీలో పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్కుమార్ గౌడ్ తన కుటుంబ సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు, స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీల ఏర్పాట్లు, విదేశీ పెట్టుబడులపై తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నామినేటెడ్ పోస్టుల్లో సమన్యాయం పాటించామని ఈ సందర్భంగా కేసీవేణుగోపాల్కు పీసీసీ చీఫ్ సవివరంగా తెలియజేశారు.

## కొత్వాల్ లేక యాక్షన్ కు

# బ్రేక్ పడ్డట్టేనా



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
నిజామాబాద్ పోలీసు కమిషనర్ పోస్టు ఖాళీగా ఉండడంతో సంబంధిత పోలీసు శాఖలో పట్టు సడలింది. పోలీసు శాఖ బాస్ లేకపోవడంతో ఇంచార్జి ఉండడంతో అధికారులు ఎవరిని ఖాతరు చేయడం లేదు. ఇటీవల నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ బదిలీ తర్వాత పోలీసు శాఖలో కింది స్థాయి అధికారుల్లో జవాబుదారితనం లోపించింది. ప్రధానంగా కమిషనర్ గా కల్మేశ్వర్ హయంలో జరిగిన బందోబస్తు సంబంధిత యాక్షన్ లు పెండింగ్ లో ఉండిపోయాయి. నిజామాబాద్ జిల్లాలో ఇసుక దందాకు సహకరించిన ఇద్దరు సిఐలు, ఏడుగురు ఎస్సైల జాబితాను గడిచిన నెలలో డీజీపీ కార్యాలయం నిజామాబాద్ కమిషనరేట్ కు పంపింది. వారిని బదిలీ చేసి లూప్ లైన్ లో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆకస్మికంగా కమీషనర్ కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్ పై పంపడంతో అవి పెండింగ్ లో ఉండిపోయాయి. సీపీ కల్మేశ్వర్ బదిలీకి వారం ముందు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీని అటాచ్ చేయడంతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ళను సస్పెండ్ చేశారు. ఇటీవల ఏసీపీని సస్పెండ్ చేస్తూ డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషనర్ గా కల్మేశ్వర్ ఉన్న సమయంలో ఈ నెల 14,15 తేదిల్లో 97 మంది పోలీసు సిబ్బందిని బదిలీ చేసిన విషయం తెల్సిందే. అందులో చాలా మట్టుకు కోర్టు కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఏఎస్సైలను ఇప్పటి వరకు రిలీవ్ చేయలేదు. వారిని కొనసాగించేందుకుప్రస్తుతం ఉన్న ఎస్ హెచ్ వోలు, సిఐలు ప్రయత్నించడం విశేషం. ముదుర్లుగా, వసూళ్ళ రాయుళ్ళుగా పేరున్న వారిని బదిలీ చేసినా కమిషనర్ లేకపోవడంతో రిలీవ్ చేయకుండా అడ్డుకోవడం విశేషం. కమిషనర్ గా కల్మేశ్వర్ ఉన్న సమయంలో అవినీతిని ప్రక్షళన చేయడానికి గాను టాస్క్ ఫోర్స్ లో పని చేస్తున్న ఇద్దరుకానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడంతో పాటు ఏడుగురిని బదిలీ చేశారు. ఏసీపీని అటాచ్ చేయగా తర్వాత సస్పెండ్ అయిన విషయం తెల్సిందే. దాంతో టాస్క్ ఫోర్స్ అనేది లేకుండాపోయింది. ఇంచార్జి పోలీసు కమిషనర్ ను నియమించిన ఇప్పటి వరకు టాస్క్ ఫోర్స్ నియామకాల విషయంలో ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. దాంతో నిజామాబాద్ లో ఇల్లీగల్ దందాలు మళ్ళీ షురూ అయ్యాయి. స్థానిక పోలీసులతో మిలాఖత్ అయిన ఇసుక వ్యాపారులు ఇసుక రవాణా చేస్తుండగా పీడీఎస్ బియ్యం దందా బహిరంగంగా సాగుతుంది. మట్కా, పేకాట స్థావరాలు ఓపెన్ గా కొనసాగుతున్నాయి. దీపావళి కావడంతో పేకాట వారోత్సవాలు ముందే ప్రారంభమయ్యాయి. గుట్కా గంజాయి క్రయవిక్రయాల దందా కొనసాగుతుంది. కొత్త బాస్ నియామకం పై సందిగ్ధం ఉండడంతో ఇటీవల ఆరోపణలు వచ్చినా దీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసిన 9 మందిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు లేకపోవడంతో వారిని బదిలీ చేస్తారా. కొనసాగిస్తారని సంశయాలు వ్యక్తమౌతున్నాయి. 97 మంది సిబ్బందిలో సగానికి పైగా రిలీవ్ కాకపోవడంతో వారిని రిలీవ్ అవుతారా లేదా అనేది అనుమానాలున్నాయి. కొత్త కొత్వల్ నియామ కం దీపావళి వరకు జరుగుతుందని చెబుతున్నారు. కానీ ఇక్కడ పని చేసేందుకు రాజకీయ ఒత్తిళ్లను తట్టుకునే వారు ఎవరు ఆసక్తి చూపడం లేదన్న వాదనలున్నాయి. నాన్ క్యాడర్ ఐపీఎస్ కమిషనర్ గా తెస్తారన్న వాదనలున్నాయి. కొత్వాల్ లేక పనులన్నీ పెండింగ్ ఉన్నాయని. పోలీసు శాఖలో టాక్ నడుస్తోంది.

## రుద్రూర్ పీ.హెచ్.సీ, జెడ్పి హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
నిజామాబాద్, అక్టోబర్ 25 : రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ లో చేపట్టిన పనులను పరిశీలించి, ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో వేర్వేరుగా జరుగుతున్న బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునే విధంగా, వారికి అర్ధమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9 తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఉపాధ్యాయినులకు సూచించారు. పాఠశాలలో ఆరుబయట మధ్యాహ్న భోజనం అన్నం వండుతుండడాన్ని గమనించిన కలెక్టర్ వంట గది ఎందుకు వినియోగించుకోవడం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థినులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని పాఠశాల హెచ్.ఎంను ఆదేశించారు. అంతకుముందు రుద్రూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలన్నర రోజుల నుండి ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి, సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. పీ.హెచ్.సీ పరిధిలో గత సెప్టెంబర్ నెలలో 7 డెంగ్యూ ఖకేసులు నమోదవగా, ప్రస్తుత అక్టోబర్ మాసంలో ఇప్పటివరకు కేవలం రెండు పాజిటివ్ కేసులు మాత్రమే నమోదయ్యాయని, సీజనల్ వ్యాధుల తీవ్రత కూడా తగ్గుముఖం పట్టిందని వైద్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

# బాల్కొండ టిఆర్ఎస్ కు భారీ ఝలక్..!




## భీంగల్ మున్సిపల్ చైర్మన్, మోర్తాడ్ మాజీ ఎంపీపీ జంప్ సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిక చేరికలను లైట్ తీసుకుంటున్న బీఆర్ యస్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ వలసల బెడద మొదలైంది. ఎమ్మెల్యే ప్రాతినిధ్యం బాల్కొండలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. అదికూడా పార్టీ అధినేత కేసీఆర్ అంతరంగికుడు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న బాల్కొండలో మరో సారి వలసలు మొదలు కావడం పార్టీవర్గాల్లో చర్చనీయాంశమైంది. భీమ్ గల్ మున్సిపల్ చైర్పర్సన్ కన్నెప్రేమలత భర్త సురేందర్ తో పాటు మోర్తాడ్ మాజీ ఎంపీపీ శివలింగ్ శ్రీనివాస్లు శుక్రవారం ఉదయం హైదరాబాద్లోని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రిసుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇద్దరు బలమైన బిసి నేతలు ఒకేసారి పార్టీ ని వీడడం హాట్ టాపిక్ గా మారింది. నిజానికి వీరిద్దరూ గతంలో కాంగ్రెస్ లోనే సుదీర్ఘ కాలం పనిచేసినవారే. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కి బినామీ గాపదేళ్లు అనేక కాంట్రాక్టు పనులు చేసిన రమేష్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల పలితాలు వచ్చిన నెలరోజులకు తిరుగుబాటు జెండా ఎత్తాడు. డీసీసీబీ చైర్మెన్ గా ఉన్న పోచారం భాస్కర్ రెడ్డి మీద అవిశ్వసం పెట్టి డీసీసీబీ పీఠం చేజిక్కించుకున్నారు. ప్రశాంత్ రెడ్డి అంతరం గికుడిగా ముద్ర వేసుకొని పదేళ్లు హవా చెలాయించిన రమేష్ రెడ్డి తిరుబాటు చేయడం పై పోచారం రగిలి పోయారు. తెరవెనుక ప్రశాంత్ రెడ్డి చక్రం తిప్పాడంటూ పోచారం స్వయంగా కెసిఆర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రశాంత్ రెడ్డి ప్రమేయం వుండదని కెసిఆర్ వెను కేసుకరావడంవల్లే మనస్తాపం చెంది పోచారం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. మరో వైపు జిల్లాలో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే గా ఉన్న ప్రశాంత్ రెడ్డి పార్టీ కష్టకాలం ఉన్న నేపథ్యంలోనూ హైదారాబాద్ కు పరిమితం అయ్యారని క్యాడర్ రగిలిపోతుంది. మంత్రి గా ఐదేళ్లు జిల్లాలో చక్రం తిప్పిన ఆయనపవర్ పోవడంతో జిల్లా సంగతి ఎలా ఉన్నా బాల్కొండ సెగ్మెంట్ క్యాడర్ కు సైతం అందుబాటులో ఉండ లేకపోతున్నారు. అందుకే ఆయా మండలంలో ద్వితీయశ్రేణి నేతలు ఒక్కోరు పార్టీ నుంచి జారుకుంటున్నారు. కాంగ్రెస్ నేతలు క్షేత్ర స్థాయిలో చేరికల మీద దృష్టి పెట్టింది లోకల్ బాడీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ వలస ల మీద ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ, లోకసభ ఎన్నికల్లో ఘోర పలితాలవచ్చిన నేపథ్యంలో కనీసం లోకల్ బాడి ఎన్నికల్లో నైన సానుకూల ఫలితాలు సాధించాలనే పట్టుదల బాల్కొండ సెగ్మెంట్ అధికార పార్టీ నేతల్లో ఉంది అదీగాక రాష్ట్రంలో ఈ సెగ్మెంట్ కు రాని విధంగా మూడు కార్పొరేషన్ చైర్మెన్ పోస్టులు ఈ సెగ్మెంట్ కు వచ్చాయి. ఇంచార్జ్ సునీల్ రెడ్డి తో పాటు కార్పొరేషన్ చైర్మెన్ లు అనిల్, మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి లకు పార్టీ బలోపేతం అగ్ని పరీక్షగా మారింది

# ఏ.టీ.సీలలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

## కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్









ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

**నిజామాబాద్, అక్టోబర్ 25 :** మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఊతమందించే అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)ను విద్యార్థినీ విద్యార్థులు, యువతీ, యువకులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా నూతన కోర్సులలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆయా జిల్లాలలో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల భవన నిర్మాణాలు, నూతన కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించిన ప్రగతిపై శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఏటీసీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. వీటి నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో (ఐ.టీ.ఐ)లలో ఏటీసీ కోర్సులను కొనసాగించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఐ.టీ.ఐలలో విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఏటీసీ కేంద్రాలకు కేటాయించిన అధునాతన యంత్రసామాగ్రిని అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని, ప్రవేశాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లలో పురోగతి సాధించామని తెలిపారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దేశిత కోర్సులలో శిక్షణ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లిలో ఏటీసీ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ ( ఒక సంవత్సరం కాల వ్యవధి) కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్స్ ( ఒక సంవత్సరం), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ ( ఒక సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్–మెకానికల్ (రెండు సంవత్సరాలు), అడ్వాన్స్డ్ సీ.ఎన్.సీ మషీనింగ్ టెక్నీషియన్ (రెండు సంవత్సరాలు), మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్ (రెండు సంవత్సరాలు) కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులను పూర్తి చేసుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థల్లోనూ ఉద్యోగాలు పొందేందుకు ఈ అధునాతన కోర్సుల శిక్షణ దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో చేరేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(పాత) ఐ.టీ.ఐ, బోధన్ ప్రభుత్వ ఐ.టీ.ఐ, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఐ.టి.ఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టికెట్పై పోటీచేసి గెలవాలి



జగిత్యాల క్రైం, అక్టోబరు 25 (  : బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికె ట్పై పోటీచేసి గెలవాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఆరో పించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల రాజకీయాలు ప్రస్తుత తరుణంలో రాజకీయ వ్యభిచారంగా మారాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కప్పుకుని ఇంకా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని సంజయ్ కుమార్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సీనియర్ నాయకుడిగా జీవన్ రెడ్డికి రైతు నాయ కుడిగా మంచి పేరు ఉందని కానీ ఇప్పుడు రాజకీయ హత్యల గురించి మాట్లాడుతున్నారని విమ ర్శించారు. పూటకో మాట.. రోజుకో విధానం అన్నట్లుగా జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతున్నార న్నారు. రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని మండిపడ్డారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ వాలడం సంజయ్ కుమార్ నేర్చుకున్నారని, అధికార ధాహంతోనే పార్టీ మారారని విమ ర్శించారు. ఈ సమావేశంలో మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, నాయకులు శీలం ప్రియాంక ప్రవీణ్, నాగేశ్వర్ రావు, గట్టు సతీష్, శివకేసరి బాబు, సాయిరెడ్డి, రిజ్వాన్, గంగాధర్ ఉన్నారు.

## రుయాస్పత్రిలో ఫ్లెక్సీలు పెడితే చర్యలు

### అధికారులకు తేల్చిచెప్పిన కలెక్టరు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 25 : 'తిరుపతి రుయాస్పత్రి నో ఫ్లెక్సీ జోన్ అనేది అందరూ గుర్తుపెట్టుకోవాలి. ప్రభుత్వ పథకాల బోర్డులు తప్ప, ఇతర ఫ్లెక్సీలు, బోర్డులు పెడితే రుయా అధికారులపై చర్యలు తప్పవు' అని కలెక్టరు వెంకటేశ్వర్ హెచ్చరించినట్లు తెలిసింది. హెచ్డీఎస వర్కింగ్ చైర్మన్గా చెప్పుకొనే సభ్యుడు బండ్ల లక్ష్మీపతి తీరుపైనా ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. వివరాలిలా ఉన్నాయి. మరోసారి లక్ష్మీపతి హెచ్డీఎస్ వర్కింగ్ చైర్మన్ అని చెలామణి అయితే తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రుయాస్పత్రిలో అధికారికంగా నిర్వహించే ఈ కార్యక్రమంలోనూ అతడికి ప్రాధాన్యం ఇవ్వరాదని, శిలాఫలకాలపైనా పేరు ఉండరాదని అధికారులకు స్పష్టంచేసినట్లు తెలిసింది.